నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

ఆదివారం 31 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 31, 2023
HYDERABAD
పేజీలు : 8
PAGES


మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న ఆలిండియా క్రాఫ్ట్స్ మేళాలో భాగంగా శనివారం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారుల నృత్య ప్రదర్శనలు విశేషంగా అలరించాయి.

8





చాదర్‌ఘాట్‌లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

లోపలి పేజీల్లో..

# మూడు రోజులు..
# 9,92,234 అర్జీలు

## శనివారం ఒక్కరోజే 4,22,490 అప్లికేషన్ల స్వీకరణ

సిటీబ్యూరో, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనకు జనం పోటెత్తుతున్నారు. మూడు రోజులుగా అభయహస్తంతో పాటు కొత్త రేషన్‌కార్డులు, ఇతర సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 9,92,234 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఇందులో అభయహస్తం కింద 8,46,097 ఉంటే..ఇతర అప్లికేషన్లు 1,46,137 ఉన్నాయి. ఒక్క శనివారమే 4,22,490 దరఖాస్తులను స్వీకరించారు అధికారులు.

**మొత్తం దరఖాస్తులు**

| జోన్ | శనివారం స్వీకరించిన దరఖాస్తులు | మూడు రోజుల్లో స్వీకరించిన మొత్తం దరఖాస్తులు |
|---|---|---|
| ఎల్బీనగర్ | 52,999 | 1,34,213 |
| చార్మినార్ | 1,17,053 | 2,48,718 |
| ఖైరతాబాద్ | 74,541 | 1,64,022 |
| కూకట్‌పల్లి | 67,872 | 1,71,968 |
| శేరిలింగంపల్లి | 38,272 | 92,414 |
| సికింద్రాబాద్ | 64,960 | 163,446 |
| కంటోన్మెంట్ ఏరియా | 6,793 | 17,453 |
| | 4,22,490 | 9,92,234 |

## అభయహస్తం అమ్మితే కఠిన చర్యలే

**మూడు భాషల్లో 40 లక్షల దరఖాస్తులు అందుబాటులో..**



స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన బల్దియా కమిషనర్ రోనాల్డ్‌రాస్

అభయహస్తం దరఖాస్తు ఫారాలను ఎవరు కూడా కొనుగోలు చేయవద్దని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్ తెలిపారు. ఎవరైనా దరఖాస్తులు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం జీహెచ్ఎంసీ పరిధిలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఒక్కో కేంద్రంలో నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం వరకు అభయహస్తం పథకం కింద 5 లక్షల 69వేల 753 దరఖాస్తులు అందగా, ఇతర అప్లికేషన్లు 71,326 వచ్చాయన్నారు. 40 లక్షల దరఖాస్తు ఫారాలను ప్రింట్ చేశామని, తెలుగు, ఉర్దూ, ఇంగ్లిష్ భాషల్లో అందుబాటులో ఉంచామన్నారు. ఆది, సోమవారం సెలవు కారణంగా రెండు రోజుల పాటు దరఖాస్తుల స్వీకరణ ఉండదని, తిరిగి 2 నుంచి 6 వరకు యథావిధిగా ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు.

## లోక్‌అదాలత్‌లో ఒక్కటైన దంపతులు

పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వదించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్ కోషి

2

## ఆర్టీసీ ఆస్తులు.. అద్దెకు

- నిధుల సమీకరణ కోసం యాజమాన్యం ప్రత్యేక చర్యలు
- బస్టాండ్లలోని స్టాళ్లు, షాపులు, హోటళ్లు, పార్కింగ్‌ల కోసం టెండర్లు
- జనవరి 8, 9 వరకు గడువు
- దాదాపు 25వేల ఎస్ఎఫ్‌టీల స్థలం అద్దెకు

4

## ఆరు గ్యారెంటీల అమలు ఎప్పుడు..?

అర్హులను ఎప్పుడు ప్రకటిస్తారు..
ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

4



## నేడు రాత్రి 1 గంట వరకు మెట్రో



సిటీబ్యూరో, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మెట్రో రైళ్ల వేళలను పొడిగించినట్లు హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి వరకు నగరవాసులంతా సంబురాల్లో పాల్గొంటున్న నేపథ్యంలో రాత్రి 11 గంటల వరకు అందుబాటులో ఉండే రైళ్లను 1 గంట వరకు నడుపుతున్నట్లు చెప్పారు. చివరి రైళ్లు ప్రారంభ స్టేషన్ నుంచి రాత్రి 12.15 గంటలకు బయలుదేరి, ఆఖరి స్టేషన్‌కు ఒంటి గంట సమయంలో చేరుకుంటాయన్నారు. నగరవాసులు బాధ్యతాయుతంగా ప్రయాణం చేయాలని, ప్రయాణికులు మద్యం సేవించి, దుర్భాషలాడకుండా మెట్రో రైలు పోలీసులు, సెక్యూరిటీ వింగ్‌లు నిఘా ఉంచుతాయని స్పష్టం చేశారు.

## నేటి అర్ధరాత్రి వరకు మద్యం

- తాగి వాహనం నడిపితే ఆరు నెలలు జైలుకు, రూ.10వేలు జరిమానా
- మద్యం సేవించిన వారికోసం డ్రైవర్లను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత నిర్వాహకులదే
- ఫ్లై ఓవర్లన్నీ రాత్రి 10 నుంచి ఉదయం 5 గంటల వరకు మూసివేత
- క్యాబ్ డ్రైవర్లు రైడ్‌కు నిరాకరిస్తే 9490617346కు ఫిర్యాదు చేయండి

5

## ఫిట్ లేని స్కూల్ బస్సులు సీజ్

**లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దు**

**హైదరాబాద్ జేటీసీగా బాధ్యతలు స్వీకరించిన రమేశ్**



సిటీబ్యూరో, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ) :వాహనదారులు క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేశ్ అన్నారు. ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. శనివారం జేటీసీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న ఆర్టీఏ సేవలను వినియోగించుకోవాలన్నారు. సేవలు పొందడంలో వాహనదారులకు ఏవైనా ఇబ్బందులుంటే సంబంధిత ఆర్టీఏ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. వాహనదారులు బాధ్యతగా వ్యవహరించి.. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, మరణాలకు కారణమయ్యేలా వాహనాన్ని నడపడం వంటి ఘటనల్లో డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు చేస్తున్నామని చెప్పారు. 31న 'న్యూ ఇయర్' పార్టీల హడావుడి ఎక్కువగా ఉంటుందని.. కచ్చితంగా వాహనదారులు నిబంధనలు పాటించాలన్నారు.